సృజనకు వేదికలు వేసవి శిబిరాలు



కొత్తపేట గ్రంథాలయంలో చెస్ ఆడుతున్న చిన్నారులు



యోగా సాధన చేస్తున్న బాలలు

ఆట పాటలు, చిత్రలేఖన పోటీలు, వ్యాయామ శిక్షణతో సమయం సద్వినియోగం

కొత్తపేట: విద్యార్థులు వేసవి సెలవులను సెల్‌ఫోన్లు, టీవీలతో వృథా చేయకుండా వేసవి శిక్షణ తరగతులు వారికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఈ మేరకు స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ సునీత ఆధ్వర్యంలో గత నెల 28 నుంచి వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు, పీఈటీలు, కవులు, కళాకారులతో బాలలకు నీతి కథలు చెప్పించడం, చదివించడం, చిత్రలేఖనం, క్రాఫ్ట్, ఆటలు, పాటలు, స్పోకెన్ ఇంగ్లిష్, వ్యాయామం, యోగా తదితర అంశాలపై శిక్షణ, పోటీలు నిర్వహిస్తున్నారు. సోమవారం విశ్రాంత పీఈటీ, సత్యసాయి సేవా సమితి సభ్యుడు మారిశెట్టి సత్యనారాయణ బాలలకు వ్యాయామం, యోగా శిక్షణ ఇచ్చారు. ఆధ్యాత్మిక అంశాలపై అవగాహన కల్పించారు. విశ్రాంత ఎంఈవో, పూర్వ తాలూకా హెడ్‌మాస్టర్ సంఘం ప్రధాన కార్యదర్శి ఏడిద సత్యనారాయణ చదరంగం (చెస్) పట్ల అవగాహన కల్పించారు.



క్లుప్తంగా

దుబాయ్, మస్కట్‌ల నుంచి క్షేమంగా స్వదేశాలకు



ఆదిలక్ష్మి



మావుళ్లు

అమలాపురం రూరల్: దుబాయ్, మస్కట్ దేశాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ముగ్గురు కోన సీమ వాసులను కేసీఎం అధికారుల క్షేమంగా వారి ఇళ్లకు చేర్చారు. అంబాజీపేట మండలం పుల్లేటిపర్రు గ్రామానికి చెందిన కే.ఆదిలక్ష్మి, అమలాపురం మండలం సవరప్పాలెం గ్రామానికి చెందిన ఎం.చామర్తి, కే.శివకృష్ణలను కలెక్టర్ కార్యాలయ వారి ఇళ్లకు చేర్చారు. ఉపాధి కోసం దుబాయ్ వెళ్లిన ఆదిలక్ష్మి ఇంటి పనిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ముగ్గురు కోన సీమ వాసులు కేసీఎం అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయ అధికారులు యెనుముల కృష్ణ పద్మరాజు, కార్యదర్శి వంటెద్దు వెంకన్నాయుడు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పప్పుల శ్రీనివాసంధరమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ కంకిపాటి వెంకట్‌కృష్ణరావు మాట్లాడుతూ ఇండియన్ టీమ్ సెలక్టర్ ట్రయల్స్ ఫర్ వరల్డ్ చాంపియన్ షిప్‌ను, ఏషియాడ్ టీమ్ సెలక్ట్స్ ట్రయల్స్‌ను ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు 29 రాష్ట్రాల నుంచి దాదాపు 800 మంది క్రీడాకారుల ఎంట్రీలు ఇప్పటికే వచ్చాయని పేర్కొన్నారు. మెన్ అండ్ వుమెన్ విభాగాల్లో 36 కేటగిరీల్లో ఈ పోటీలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గారపాటి చంద్రశేఖర్, అసోసియేషన్ ప్రతినిధులు ముత్తాబత్తుల వెంకటరమణ, ఆకెట్టి ఆదిబాబు, నార్ని శ్రీను, పెద్ది రెడ్డి రాము, చిక్కం రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

శివకృష్ణ

15 నుంచి జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలు

అమలాపురం టౌన్: స్థానిక సత్యనారాయణ గార్డెన్స్‌లో ఈనెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ 15వ జాతీయ సబ్ జూనియర్ అండ్ జూనియర్ క్లాసిక్ (మెన్ అండ్ వుమెన్) పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్-2026 పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్, జిల్లా హెల్త్ ఫిట్‌నెస్ జిమ్‌ల ప్రతినిధులు తెలిపారు. ఆరు రోజుల పాటు జరిగే ఈ పోటీల ట్రోఫర్లను ఎంపీ గంటి హరీష్ మాధుర్ మంగళవారం విడుదల చేశారు. స్థానిక ఎంపీ క్యాంపు కార్యాలయంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు యెనుముల కృష్ణ పద్మరాజు, కార్యదర్శి వంటెద్దు వెంకన్నాయుడు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పప్పుల శ్రీనివాసంధరమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ కంకిపాటి వెంకట్‌కృష్ణరావు మాట్లాడుతూ ఇండియన్ టీమ్ సెలక్ట్స్ ట్రయల్స్ ఫర్ వరల్డ్ చాంపియన్ షిప్‌ను, ఏషియాడ్ టీమ్ సెలక్ట్స్ ట్రయల్స్‌ను ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు 29 రాష్ట్రాల నుంచి



పోటీల బ్రోచర్లను విడుదల చేస్తున్న ఎంపీ హరీష్ మాధుర్, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు

కొనసాగిన వ్యవసాయ కార్మిక రాష్ట్ర మహాసభలు



వ్యవసాయ కార్మిక రాష్ట్ర మహా సభల్లో జెండాను ఆవిష్కరిస్తున్న నేతలు

అమలాపురం టౌన్: ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 30వ రాష్ట్ర మహా సభలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక గంగరాజు ఫంక్షన్ హాలులో జరిగిన సభల్లో ఈ మేరకు 14 తీర్మానాలు ఆమోదించారు. కార్మిక నేత కేతా సూర్యారావు వ్యవసాయ కార్మిక జెండాను ఆవిష్కరించి అనంతరం అమర వీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్సీ ఇక్క వెంకటేశ్వరరావు అధ్యక్షోపన్యాసం చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సభల్లో కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, అఖిల భారత సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.లోకనాథం, కాలె వెంకటేశ్వరరావు, సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ వి.రాణి తదితరులు ప్రసంగించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను దుయ్యబట్టారు.

రేపటి నుంచి 'శుభకార్యాలకు' బ్రేక్

- 36 రోజుల పాటు వివాహాలకు విరామం
- జూన్ 19 నుంచి మళ్లీ ముహూర్తాలు

శుభకార్యాలు పనికిరావు



ద్వారకాతిరుమల: వివాహది శుభ ముహూర్తాలకు 36 రోజులపాటు బ్రేక్ పడనుంది. ఈ నెల 18 నుంచి వచ్చేనెల జూన్ 18 వరకు అధిక జ్యేష్ఠ మాసం (మూఢమి) కావడంతో ఈ నెలలో ఆఖరి ముహూర్తం 13న పెద్ద ఎత్తున వివాహాలు జరగున్నాయి. మళ్లీ జూన్ 19 నుంచి శుభ ముహూర్తాలు ప్రారంభం కానున్నాయి. ఈ మౌఢ్యమి వల్ల వివాహ సంబంధ వృత్తులపై ఆధారపడిన వారికి పనులు లేనట్టే. ఈ ఏడాది ముహూర్తాలు ఇవే..

– గోవిందవర్ధుల వెంకటరమణ మూర్తి శర్మ, పురోహితుడు, ద్వారకాతిరుమల

ఇద్దరు బైక్ దొంగల అరెస్టు

4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): నగరంలో వరుస బైక్ దొంగతనాల కేసులను త్రీటౌన్ పోలీసులు ఛేదించారు. ఇద్దరు యువకులను అరెస్ట్ చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు. విశాఖపట్నానికి చెందిన ఇద్దరు యువకులు వ్యసనాలకు బానిసలై బైక్ దొంగతనాల బాట పట్టినట్లు పోలీసులు వెల్లడించారు. వారు తెలిపిన వివరాల మేరకు నిందితులు ఖరీదైన రాయల్ ఎన్‌ఫీల్డ్ వాహనాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేస్తున్నట్లు తెలిపారు. వీరు దొంగిలించిన వాహనాలను ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారు. ఇటీవల త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ వాహనాల చోరీలు పెరగడంతో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో వచ్చిన పక్కా సమాచారంతో త్రీ టౌన్ ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు నిమా పెట్టి ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా బైక్ దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు సమాచారం. నిందితుల నుంచి మూడు రాయల్ ఎన్‌ఫీల్డ్, ఒక జూక్ బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.



బైక్‌లు దొంగతనం చేస్తున్న నిందితులతో త్రీటౌన్ పోలీసులు

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం



ఫైజాన్ మృతదేహాన్ని తీసుకువస్తున్న స్నేహితులు

యానాం: స్థానిక గౌతమీ గోదావరిలో స్నేహితులతో స్నానానికి దిగి గల్లంతైన రాజమహేంద్రవరం మంగళవారపుపేటకు చెందిన అబ్దుల్ ఫైజాన్ (18) మృతదేహం లభ్యమైంది. సోమవారం అర్ధరాత్రి అగ్నిమాపకదళ సిబ్బంది, మత్స్యకారులు అతడి మృతదేహాన్ని గుర్తించి ఒడ్డుకు చేర్చారు. అనంతరం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు గుండెలు బాదుకుంటూ కన్నీరుమున్నీరయ్యారు. యానాం ఎస్సై కుమరన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. పుష్కరాల వద్ద గర్జింనిన బారికేడ్ల వద్ద మెష్ నిర్మించకపోవడం వల్ల ఈ గొల్లాల మధ్య నుంచి గోదావరిలో జారిపోయాడని స్థానికులు అంటున్నారు.

19న కవి, గాయక సమ్మేళనం

రాజమహేంద్రవరం నిడదోలు: అంబేద్కరీయం పేరున ఈ నెల 19వ తేదీన నగరంలో కవులు, గాయకుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ సేవా కేంద్రం (ఆస్ట్రా) ట్రెజరర్ డాక్టర్ గుబ్బల రాంబాబు మంగళవారం తెలిపారు. స్థానిక మోడల్ కాలనీలోని ఎల్‌వీని ఉద్యోగుల సంఘ భవనంలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సమ్మేళనం నిర్వహించనున్నామని, ఉమ్మడి జిల్లాల నుంచి సుమారు 150 మంది పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. పాల్గొనదలిచిన వారు ఆ రోజు 9 గంటలకు స్వయంగా రావచ్చని తెలిపారు. అంబేద్కర్ భావకాలం, దేశానికి ఆయన చేసిన సేవలు, ఆలోచనా విధానం ప్రధాన అంశంగా సమ్మేళనం సాగుతుందని తెలిపారు. నందానకర్లలుగా తూర్పుగోదావరి జిల్లా నుంచి డాక్టర్ గూటం స్వామి, కోనసీమ జిల్లా నుంచి కవి వీవీఎస్ సత్యనారాయణ, కాకినాడ జిల్లా నుంచి బొద్ద ఉపాసకుడు గిద్ద వరప్రసాద్ వ్యవహరిస్తారని రాంబాబు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

మృతి చెందిన రమేష్

అంబాజీపేట: ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి రేకుల షెడ్డులో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఐనుకుదురుపేట మెరకపేటకు చెందిన బాల రమేష్ (50) రాజమహేంద్రవరంలో ఓ ప్రైవేటు సంస్థలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 6వ తేదీన అక్కడి నుంచి మెరకపేటకు వచ్చి ఆర్థిక ఇబ్బందులతో కలత చెందుతూ ఈ నెల 11న తన ఇంటి వెనుక ఉన్న రేకుల షెడ్డులో ఉరి వేసుకున్నాడన్నారు. సమీప బంధువు చూసి రాజమహేంద్రవరంలోని రమేష్ భార్యకు సమాచారం అందించారన్నారు. మృతుడికి భార్య, ఇరువురు కుమార్తెలు ఉన్నారన్నారు. మృతుడి భార్య వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.లలో)
కొత్త కొబ్బరి (స్క్రింటాల్)	20,000 - 22,500
కొత్త కొబ్బరి (రెండో రకం)	10,500 - 12,000
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	25,000
గటారుగ (వెయ్యి)	22,000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	24,000
గటారుగ (వెయ్యి)	21,000
వీటికాయ	
పాత (ముక్కురు)కాయ (వెయ్యి)	15,000 - 16,000

హోమ్ స్టేటస్!

- పేరు.. రూపు మార్చుకున్న బిడిదిళ్లు
- వేడుక ఏదైనా అవసరాల మేరకు వసతులు
- విలాసవంతంగా తీర్చిదిద్దుతున్న నిర్వాహకులు
- అద్దె రైతుల అదే స్థాయిలో వసూలు
- పల్లెలకూ విస్తరిస్తున్న కొత్త ఒరవడి

బిడిది గృహం

రాయవరం: వివాహ వేడుకలో విడిదింటిది ఓ ప్రధాన భూమిక. ఏ మాత్రం తేడా వచ్చినా.. ఏ లోపం కనపడినా మొదటి పేచీ మొదలయ్యేది అక్కడే. సహజంగా ఆడపెళ్లివారింటే వివాహాలు జరుగుతాయి. ఆచార వ్యవహారాలను బట్టి కొన్ని రోజుల ముందు నుంచే మగ పెళ్లివారి కోసం వివాహ వేదికకు సమీపంలోనే విడిదింటిని ఏర్పాటు చేస్తారు. ఎన్నో ఆసరాపాలు.. వ్యయ ప్రయాసలకోర్చి మంచి మార్పులంతో వచ్చే వారు రావడంతోనే ప్రయాణ బడలిక తీర్చుకోవడానికి అలా ఓ కుర్చీలో వాలిపోవాలని చూస్తారు. ఆ సమయంలో పెద్దలు ఏదో సరిపెట్టుకున్నా కొందరు అది బాలేదు.. ఇది బాలేదు అంటూ రాగాలు తీస్తుంటారు. ఇటువంటి పరిస్థితులు నేడు అంతగా లేకపోయినా వేడుక ఏదైనా సకల సౌకర్యాలతో అద్దెకు ఇచ్చే విడిదిళ్ల చాలానే అందుబాటులో ఉన్నాయి. వీటినే ఇప్పుడు పేరు మార్చి ఇంగ్లిష్‌లో హోమ్ స్టేగా పిలుస్తున్నారు. గ్రామాల్లో సైతం లగ్జరీ రూమ్స్, వంద మందికి సరిపడా మిని బ్యాంకెట్ హాల్, పార్క్ హోమ్ థియేటర్ ఇలా ఎన్నో అందుబాటులో ఉన్నాయి.

కార్పొరేట్ కంపెనీల సమావేశాలు, గెట్ టుగెదర్లు, పుట్టిన రోజు, వివాహ నిశ్చయ తాంబూలం, లగ్న పత్రిక రాసుకోవడం ఇలా దేనికైనా హోమ్ స్టేలు సిద్ధంగా ఉంటున్నాయి. ఇటీవలి కాలంలో అన్నీ ఏసీ కల్యాణ మండపాలుగా మారిపోవడంతో అద్దె, నిర్వహణ, విద్యుత్ బిల్లు వంటి ఖర్చులు మొత్తంగా రూ.లక్ష పైనే అవుతోంది. అంత పెద్ద మొత్తం వృథా అనుకునే వాళ్లు ఈ హోం స్టేలను బుక్ చేసుకుంటున్నారు.

అందుబాటు ధరల్లో

రూ.10 వేల నుంచి రూ.30 వేల మధ్యలో సకల సదుపాయాలతో ఇటువంటి హోమ్‌స్టేలు లభిస్తున్నాయి. వీటికి డిమాండ్ బాగా ఉండడంతో ఇటీవల కాలంలో పట్టణాలతో పాటుగా, పల్లెల్లోనూ ఈ హోమ్ స్టేలు సులువుగానే దొరుకుతున్నాయి. సహజంగా దూర ప్రాంతం నుంచి వచ్చిన వారు కాసేపు విశ్రాంతి తీసుకునేందుకు మంచి సౌకర్యాలతో నాలుగు నుంచి ఆరు లగ్జరీ డబుల్ బెడ్ రూంలు అందుబాటులో ఉంచుతున్నారు. మినీ హాల్స్‌లో 50 నుంచి 100 మంది వరకు కూర్చునే ఏర్పాట్లు చేస్తున్నారు.

బిడిది గృహంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు

విలాసవంతమైన సదుపాయాలతో

ఆధునిక సౌకర్యాలతో కిచెన్, లాండ్రీ, డైనింగ్ హాల్ వంటి సదుపాయాలు వీటిలో అందుబాటులో ఉంచుతున్నారు. పచ్చని సోయగాలతో ఆహ్లాదం పంచడానికి ఓపెన్ టెర్రస్, స్విమ్ లాంజీను కూడా సిద్ధం చేస్తున్నారు. వీటి వద్ద పాటో షూట్‌కు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇటువంటి హోంస్టేలు వల్ల గ్రామాల్లో అందుబాటులోకి తెస్తున్నారు. అలానే డెస్టినేషన్ వెడ్డింగ్ కూడా చేసుకోవచ్చు. కొన్ని విడిదిళ్లలో మినీ స్విమింగ్ పూల్స్ కూడా ఏర్పాటు చేస్తూ పార్టీలను ఆకట్టుకుంటున్నారు.

ఇద్దరిపై విద్యుత్ చౌర్యం కేసు



ఆయిల్ పామ్ తోట నుంచి విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న బిజిలెన్స్ అధికారి

గండేపల్లి: కాకినాడ, రాజమహేంద్రవరం విద్యుత్ బిజిలెన్స్ అధికారులు ఆయిల్ పామ్ తోటలో మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేసి ఇద్దరిపై కేసు నమోదు చేశారు.

వివరాల్లోకి వెళితే అధికారులకు అందిన సమాచారం మేరకు గోకవరం రోడ్డులో ఉన్న జెడ్ రంగం పేట రెవెన్యూ పరిధి జగ్గంపేటకు చెందిన కోంద్రోతు నాంబాబుకు చెందిన ఆయిల్ పామ్ తోటకు ఆనుకుని వేరొకరి పొలం ఉంది. ఆ పొలంలో బోరుకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలంటే నాంబాబు పొలం మీదుగా లైన్ వెళ్లాల్సి ఉంది. అందుకు నాంబాబు అంగీకరించలేదు. దీంతో విద్యుత్ అధికారులు అతడి విద్యుత్ కనెక్షన్‌ను కట్ చేశారు. దీంతో అతడు కోర్టును ఆశ్రయించాడు. కోర్టు విద్యుత్ సరఫరా జరిపించుకు అనుమతించి సుమారు నెల రోజులు గడుస్తున్నప్పటికీ అధికారులు కనెక్షన్ ఇవ్వలేదు. ఆయిల్ పామ్ తోట ఎండిపోవడం, పశువులు దాహార్తికి సీజ్‌లేకపోవడంపై అధికారులకు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పరిశీలనకు వచ్చిన అధికారులు అతని పక్కనున్న పొలంలో రైతులు వారికి సమీపంలోని విద్యుత్ స్తంభం నుంచి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నట్లు గుర్తించారు. ఈ మేరకు ఇద్దరి రైతులపై కేసు నమోదు చేసినట్లు విద్యుత్ విజిలెన్స్ సీఐ కె.నాగామోహన్ రెడ్డి. ఏఈ కె.యర్రప్రసాద్ తదితరులు తెలిపారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
ROSARB ప్రాంతీయ కార్యాలయం (రాజమండ్రి)
5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్ట్రీట్, కన్నేపేట, రాజమండ్రి-533101, ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్ : 0883-2490502, ఇమెయిల్: sarrjy@bankofbaroda.bank.in

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన అనుబంధం IV-A (రూల్ 6(2) & 8(6) చూడగలరు))

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6(2) & 8(6) నిబంధనలతో చదువబడే సర్ఫసీ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింది స్థిరాస్తుల అమ్మకానికి -సేలు అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్ చేయబడి **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేయబడుతుంది ఈ దిగువ చెప్పబడిన ఖాతాలు యొక్క మొత్తములు మరియు వేసిన నోటీసు పరిధి స్థిరాస్తులను **"ఎక్కడ ఏమి ఉన్నది అదే" "అక్కడ ఏమి ఉన్నది అదే" మరియు "ఏదైతే ఉన్నది అదే"** ప్రాతిపదికన అమ్మడం జరుగుతుంది.

ఋణగ్రహీతలు / తనఖాదారు/హామీదారు/జామీనుదారు పేరిట అప్పులు, బాధ్యాలు/ రికవర్సు ధర/ఉంచిన తేది & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం మొదలగు వివరములు దిగువ తెలుపబడినవి.

	ఋణగ్రహీత/లు /హామీదారు/ జామీనుదారు/లు : 1) శ్రీ దంగేటి రమణికాంత్, తండ్రి : శ్రీరామయ్య, ప్లాటు నెం.303, లేపాక్ష్మి ప్లాట్, వికాలపురం, విద్యానగర్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533105. 2) శ్రీమతి దంగేటి మహాలక్ష్మి, భర్త : శ్రీ దంగేటి రమణికాంత్, ప్లాటు నెం.303, లేపాక్ష్మి ప్లాట్, వికాలపురం, విద్యానగర్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533105.
	మొత్తం బకాయి : రూ. 26,21,721/- ప్లస్ తేది.09-12-2024 నుండి వర్తించే & చెల్లించే వరకు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మరియు ఖర్చులు.
	స్థిరాస్తి వివరములు : ఏ-షెడ్యూలు : తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో, రూరల్ రాయవరంనకు పడమర దిశలో మరియు ప్రస్తుతం రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వేర్పుడిన, విశాఖపురం భూమిలోని ఆర్.యస్.నెం.90, లే అనుబ్ ప్లాటు నెం.ఎల్ గా గల 1600 చ.గ.ల లేదా 668.88 చ.మీ.ల విస్తీర్ణం గల స్థలము సహిత దోర నెం.5-7-6-22గా గల ఇన్ని ఇంటిమెంటరీ హక్కులతో సహా కలదు. **హద్దులు : తూర్పు :** 20 అ.ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ఇతరుల స్థలము-120.00, **పడమర :** ఇతరుల స్థలము-120.00, **ఉత్తరం :** 20 అ.ల వెడల్పు రోడ్డు.
	బి-షెడ్యూలు : పైన తెలిపిన ఏ షెడ్యూలు ఆస్తిలో నిర్మించిన రేసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.303 (3 బెడ్ రూమ్స్ ఫ్లాటు) ఆస్తి. **హద్దులు : తూర్పు :** మెయిన్ ఎంట్రన్స్ & గ్ అడుగుల వెడల్పు బాల్కానీ, **దక్షిణం :** స్టెయిర్ కేస్ & లిఫ్ట్, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై **స్వాధీనం యొక్క స్థితి :** భౌతికం
	రిజర్వు ధర : రూ.34,00,000/- ధరావతు : రూ.5,40,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ.15,000/-

ఈ వేలం తేది & సమయం : 04-06-2026, సమయం : మధ్యాహ్నం గం.02-00 ల నుండి సాయంత్రం గం.06-00 ల వరకు (వేలం ముగిసే వరకు ప్రతి 10 నిమిషాలకు ఒక్కసారి ఆటోమేటిక్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును)

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : 03-06-2026, చదవడం గం.11.00 ల నుండి సాయంత్రం గం.05.00 ల వరకు

అమ్మకం యొక్క నిబంధనలు నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్ : **https://bankofbaroda.bank.in/e-auction** మరియు **https://baanknet.com** లింకేసు చూడగలరు. అస్తి గురించి వివర్ల అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం.: 75699 61199 నందు సంప్రదించగలరు.

తేది : 12-05-2026, ప్రదేశం : రాజమండ్రి సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

సాక్షి క్లాసిఫైడ్స్

Wanted

■కాకినాడ, రాజమండ్రి లో పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్స్, టెలికాలర్ & కలెక్షన్ ఏజెంట్ (M) కావలెను. అర్హత ఇంటర్ /డిగ్రీ జీతం: 17000 to 21000 సంప్రదించండి : 9010551069 [SCA 24012760]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.